క్లుప్తంగా

నేడు కాంగ్రెస్ నియోజకవర్గ సమావేశం

మక్తల్: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన మక్తల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సమావేశానికి పార్లమెంటరీ ఇన్‌చార్జ్ చల్లా వంశీచంద్‌రెడ్డి హాజరవుతారని అన్నారు. మక్తల్ ట్యాంకు బండ్ నుంచి ఉదయం 9 గంటలకు బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం శ్రీపడమటి అంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యకర్తలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉమ్రా యాత్రికుడికి సన్మానం

ఊట్కూరు: ఖానాపూర్‌లో ఉమ్రా(హాజ్) యాత్రికుడు మహ్మద్ కృషిద్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీకేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ హాజ్ యాత్రను భక్తి శ్రద్ధలతో పూర్తి చేసుకొని రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు ఎల్కోటి నారాయణరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవికుమార్, వెంకటేష్‌గౌడ్, దుర్గం శ్రీనివాస్, లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

మరికల్: ప్రభుత్వం పాఠశాల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన భోజనం అందించాలని ఉపసర్పంచ్ శివకుమార్‌తో పాటు వార్డు సభ్యులు ఏజెన్సీలకు సూచించారు. శనివారం వారు విద్యార్థులకు పెడుతున్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం భోజన నిర్వాహకుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న వారి వేతనాలను మంజూరు చేసేందుకు అధికారులతో మాట్లాడుతామన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కమల్, నాగరాజ్, రామకృష్ణారెడ్డి, మల్లేష్, రాము పాల్గొన్నారు.

బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మరికల్: బీడీ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ సంఘం నాయకులు బాలమణి, లక్ష్మమ్మ, రజియాబేగంలు తెలిపారు. జిన్నారంలో శనివారం వారు మాట్లాడుతూ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని పని చేస్తున్న బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన వారందరికి పింఛన్లు, రూ.5 లక్షల బీమా పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యల పరిష్కారం కోసం కార్యదర్శికి వినతి పత్రం సమర్పించారు.ఆశాబీ, కాంతిబీ, అంజమ్మ, మహేశ్వరమ్మ, హేమలత, శంకరమ్మ పాల్గొన్నారు.

బాలికల అభివృద్ధి అందరి బాధ్యత

దామరగిద్ద: బాలికల అభివృద్ధి అందరి బాధ్యత అని అంగన్‌వాడీ టీచర్ ప్రమీల అన్నారు. శనివారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండలంలోని కందెన్‌పల్లి, తదితర గ్రామాల్లో బాలల సంరక్షణపై అవగాహన కల్పించారు. బాలిక నైపుణ్యాభివృద్ధి ప్రాముఖ్యతను తల్లి దండ్రులకు వివరించారు. ఆడపిల్లలను నిర్లక్ష్యం చేయకుండా బడికి పంపాలన్నారు. స్త్రీలు విద్యావంతులైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇంటింటికీ బీబీబీపీ స్టిక్కర్లను అతికించారు. ఏఎన్ఎం అరుణ, అంగన్‌వాడీ టీచర్ వెంకటమ్మ, ఆశా వర్కర్ కృష్ణవేణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పట్టుదలతోనే బంగారు భవిష్యత్

మక్తల్: ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో ఉండి పట్టుదలతోనే ఏదైనా సాధించాగలమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మక్తల్‌లో తెలంగాణ రాష్ట్ర టెన్నికాయిట్ అధ్యక్షుడు, కార్యదర్శులు మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కేఆర్‌పీ శ్యాంసుందర్‌ల పిలుపు మేరకు సాయి జ్యోతి ఉన్నత పాఠశాల మైదానంలో బాలబాలికలకు జూనియర్స్ టెన్నికాయిట్ క్రీడలను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, చంద్రకాంత్‌గౌడ్, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వెంకటయ్య, రమణమ్మ, దీప, రాఘవేందర్, శివ, శంకర్, రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

దామరగిద్ద: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మల్‌రెడ్డిపల్లి పాఠశాలలో ఎస్ఎంసీ చైర్మన్ తన తల్లి చిన్న మనెమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ సవిత బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పెరుమళ్లు, హన్మంతు, లాలప్ప, మహిపాల్, రవీందర్‌రెడ్డి, మహేష్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

23న ఎల్లంపల్లిలో కబడ్డీ పోటీలు

నర్వ: అయోధ్య శ్రీరాముల వారి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకొని ఈ నెల 23న ఎల్లంపల్లిలో ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు హనుమాన్ యువజన సంఘం సభ్యులు తెలిపారు. వివరాలకు సెల్ నెంబర్లు 90007 48837, 63013 07028, 88977 18661లను సంప్రదించాలని కోరారు.

ఆత్మగౌరవానికి ప్రతీక రామాలయం


మక్తల్‌లో శ్రీరాముడి చిత్రపటంతో ముగ్గులు వేస్తున్న మహిళలు

మక్తల్: పట్టణంలోని భవానీ మాత ఆలయంలో భవసార క్షత్రియ సమాజ్‌కు చెందిన మహిళలు ముగ్గులతో శ్రీరాముడి మందిరం ముగ్గులు వేసి రామ నామం జపించారు. జనవరి 22న రాముడి విగ్రహాల ప్రతిష్ఠాపన సందర్భంగా మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో యువజన అధ్యక్షుడు అంబదాస్‌రావు, గౌరవ అధ్యక్షురాలు బేడికే రేణుక, అధ్యక్షురాలు రంజన, ఉపాధ్యక్షురాలు మహేందర్, విజయలక్ష్మి, అనసూయ, సావిత్రి, లక్ష్మీబాయి, గాయత్రి, ప్రియాంక, రుక్మిణి, శైలు, సురేఖ, వరలక్ష్మి, భానుప్రియ, కృష్ణవేణి, సురేఖ, సుభద్ర, జీవన్‌రావు, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

మాగనూర్: మండలంలోని వర్కూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో అయోధ్య పూజిత అక్షింతలకు యువకులు, గ్రామ పెద్దలు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఊరేగింపు చేశారు. ఈ సందర్భంగా అక్షింతలతో పాటు ఆలయ ఫొటో, కరపత్రం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయోధ్యలో ఆలయ నిర్మాణం హిందువుల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు.

కృష్ణా: మండల కేంద్రంలో శనివారం ప్రతి ఇంటికి రెండు దీపాంతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ భక్తులు మట్లాడుతూ అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ప్రతి ఇంటిలో రెండు దీపాలను వెలిగించాలని కోరుతూ దీపాంతలు అందించారు. అనంతరం గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంగప్పగౌడ, జీవన్, నారయణబట్, శక్తి సింగ్, భీంసీ, కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: పెద్దకడ్మూర్‌లో శ్రీరామ భక్తజన బృందం సభ్యులు ఇంటింటికీ శ్రీరాముడి అక్షింతలు, కరపత్రాలు, శ్రీరాముడి ఫొటోను అందించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రవీణకుమార్ మాట్లాడుతూ.. ఈ నెల 22న అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, భక్తజన బృందంచే భజనలతో ఊరేగింపు, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా సాయంత్రం ప్రతి ఇంటిలో ప్రజలు తప్పకుండా 5 దీపాలను వెలిగించి ప్రత్యేక దీపావళిని జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భక్తజన బృందం సభ్యులు ఆనంద్, దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్, నాగరాజుగౌడ్, అంజన్న, నర్సింహ, మధు, అనిల్, తదితరులు పాల్గొన్నారు.


కృష్ణాలో దీపాంతలను పంపిణీ చేస్తున్న నాయకులు


వర్కూర్‌లో..


పెద్దకడ్మూర్‌లో..

నూతన ఓటర్ల దరఖాస్తుల పరిశీలన


గుడెబల్లూర్‌లో పోలింగ్ బూతును పరిశీలిస్తున్న జేసీ అశోక్‌కుమార్

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్, కృష్ణా గ్రామాల్లో గల పోలింగ్ బూతులను శనివారం జాయింట్ కలెక్టర్ అశోక్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18ఏళ్లు నిండిన యువత ఈ నెల 28వ తేదీ వరకు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో ఫాం-6లో 23 మంది, ఫాం 7లో ఒకరు, ఫాం 8లో 12 మంది పేర్లను నమోదు చేసినట్లు తెలిపారు. అదే విధంగా కర్ణాటకలో నివసించే వారు ఓటర్ నమోదు చేసుకుంటే వారి పేర్లను తిరస్కరించినట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ అమర్‌నాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదనమోహన్‌రెడ్డి ఉన్నారు.

కోస్గి: ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో నూతనంగా పేర్లు నమోదు చేసుకున్న ఓటర్ల దరఖాస్తులను శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 140, 143, 155 పోలింగ్ కేంద్రాల పరిధిలో వచ్చిన దరఖాస్తుల వివరాలు తెలుసుకున్నారు. నూతన ఓటర్ల జాబితా తయారీలో తప్పులు లేకుండా అర్హుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సూచించారు.

మద్దూరు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 ఏళ్లు పూర్తి చేసుకున్న యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని మద్దూరు తహసీల్దార్ జయరాములు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి, డబుల్ ఉన్న ఓట్ల తొలగింపు, మార్పులు చేర్పుల కోసం రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టిందని ఆయన తెలిపారు. శనివారం మద్దూరు పరిధిలో 44 పోలింగ్ బూత్‌ల్లో కొత్త ఓటర్ల నమోదు 18 మంది, మరణించిన, డబుల్ ఓటర్ల తొలగింపునకు 176, మార్పులు చేర్పులకు 22 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం కూడా ఈ నమోదు కార్యక్రమం ఉంటుంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొత్తపల్లి మండలంలో..

కొత్తపల్లి మండలంలో 18 పోలింగ్ స్టేషన్లలో కొత్త ఓటర్ల నమోదు 56 దరఖాస్తులు, మరణించినవారు, డబుల్ ఓటర్లు ఉన్నవి తొలగించడానికి 278, మార్పులు చేర్పులకు 31 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ అనిల్‌కుమార్ తెలిపారు.

వీఓఏ రవి అక్రమాలపై విచారణ


లింగంపల్లిల్లో వీఓఏను విచారిస్తున్న ఏపీఎం వనజ

మక్తల్: మండలంలోని లింగంపల్లిలో వీఓఏ రవి చేసిన అక్రమాలపై ఏపీఎం వనజ విచారణ చేపట్టారు. గ్రామంలో మొత్తం 19 సంఘాలు ఉండగా.. రూ.34.81లక్షల స్త్రీనిధి రుణాల్లో అవకతవకలు వచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై రవి స్పందిస్తూ గతంలో వీఓఏలుగా పని చేసిన వారు అవినీతికి పాల్పడ్డారని, దీనిలో తనకు ఎలాంటి సంబంధం లేదని అధికారులకు వివరించారు. వారిని కూడా విచారించాలని కోరారు. దీంతో మహిళ సంఘాల ప్రతినిధులు ఐకేపీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వీఓఏ రవి అక్రమాలు చేశారని వారు బలంగా వాదిస్తున్నారు. విచారణలో సీసీ భీమయ్య, అసిస్టెంట్ మేనేజర్ అమీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడితే జరిమానా

మరికల్: దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు వాడితే వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం మరికల్‌లో ప్రతి దుకాణానికి వెళ్లి ప్లాస్టిక్ నివారణ ఇప్పటి నుంచే అమల్లోకి వస్తుందని, ఈ విషయాన్ని దుకాణాదారులు గ్రహించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివకుమార్, వార్డు సభ్యులు రామకృష్ణారెడ్డి, మల్లేష్, నాగరాజ్, కమల్, రాము, సందీప్, రాజు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మరికల్: సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని వైఆర్‌జీ కేర్ సంస్థ సూపర్‌వైజర్ కృష్ణ అన్నారు. ఎలిగండ్లలో శనివారం ఆ సంస్థ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఐవీ, టీబీ, తదితర వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, 18 ఏళ్లు నిండిన వారందరు తప్పకుండా హెచ్ఐవీ పరీక్ష చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవమ్మ, డీఆర్‌పీ శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మణ్, కార్యదర్శి రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదు

ధన్వాడ: విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణకు గురికారాదని ఎస్ఐ రమేష్ అన్నారు. శనివారం మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయసులో ఆకర్షణ, ప్రేమ వ్యామోహానికి గురై జీవితాలు నాశనం చేసుకోవడం జరుగుతుందని, అలాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. చదువుకునే వయసులో అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు కష్టపడి చదువుకోవాలన్నారు. తమ తల్లితండ్రులు చేసే కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని బాగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించి ఊరికి, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు.

వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

మద్దూరు: ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం(ఎఐపీకేఎంఎస్) జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్, ప్రజాపంథా ఏరియా కార్యదర్శి నర్సిములు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఈ సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం వెంటనే ప్రారంభించి కూలీ రేట్లు పెంచాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఉషప్ప, కార్యదర్శిగా నర్సిములుతో పాటు మరో 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నారాయణ, వెంకట్, రాములు, అంజి, కిష్టప్ప, రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయం శుద్ధి



నారాయణపేట: శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య తరపున ట్రస్ట్ పిలుపు మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని అంబభవానీ ఆలయాన్ని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత నాగురావునామాజీ, ట్రస్ట్ సభ్యులు కడిగి శుద్ధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 22న అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి గుడిని శుభ్రం చేసి ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ, కౌన్సిలర్ ప్రమీల బాయి, బీజేపీ , బీజేవైఎం నాయకులు ఉమాకాంత్, చందు, అర్జున్, చేతన్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి



మరికల్: జిన్నారం శివారులో రహస్యంగా పేకాట ఆడుతున్న స్థావరంపై శనివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. కొన్ని రోజుల నుంచి వివిధ గ్రామాల, పట్టణాల నుంచి వచ్చిన కొందరు వ్యక్తులు జిన్నారం శివారులోని రహస్య ప్రాంతంలో పేకాటాడుతున్న విషయాన్ని తెలుసుకున్న పోలీసులు వారిని చుట్టు ముట్టారు. 13 మందిని అదుపులోకి తీసుకుని వారివద్ద రూ.29,760 నగదు, 13 సెల్‌ఫోన్లు, 8 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పట్టణమంతా పరిశుభ్రంగా ఉండాలి

జిల్లా అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్


శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్

నారాయణపేట: పట్టణమంతా పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శనివారం స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రొగ్రాం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వార్డులలో నిర్వహించగా అడిషనల్ కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో రోడ్లపై చెత్త వేయరాదని గృహ యజమానులకు సూచించారు. మురికి నీరు తొలగించుట, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలన్నారు. అడిషనల్ కలెక్టర్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ సునీత, సిబ్బంది ఉన్నారు.

మాజీ మంత్రి ఎల్కోటి ఆశయ సాధనకు కృషి


ఎల్లారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూరు: దివంగత మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం ఊట్కూరులో ఎల్లారెడ్డి 9వ వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లారెడ్డి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. సమితి అధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, నాయకులు చంద్రకాంత్‌గౌడ్, బంగ్లా లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎల్కోటి జనార్దన్‌రెడ్డి, ఎల్కోటి నారాయణరెడ్డి, మట్కర్ బాల్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, మక్తల్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు గుండుమాల్ విద్యార్థులు

కోస్గి: గుండుమాల్ మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు దస్తమ్మ, పవన్ జిల్లాస్థాయిలో ప్రతిభ చూపినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని పీఈటీ రాకేష్‌శర్మ తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, హెచ్ఎం భాను ప్రకాష్ రెడ్డి అభినందించారు.

12 ట్రాక్టర్ల ఇసుక డంపు సీజ్


నేరడగం వాగులో ఇసుక డంపును సీజ్ చేస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

మాగనూర్: నేరడగం సమీపంలోని పెద్ద వాగు వద్ద పన్నెండు ట్రాక్టర్ల ఇసుక డంపును గుర్తించి సీజ్ చేసినట్లు తహసీల్దార్ సతీష్‌కుమార్ తెలిపారు. 'జోరుగా ఇసుక దందా' అనే శీర్షికన శనివారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురించడంతో స్పందించిన కలెక్టర్ మాగనూర్ మండల రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేశారు. దీంతో మాగనూర్ ఆర్ఐ శ్రీశైలంతో పాటు ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో పలు ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీఆర్ఏలు లేనందున సీజ్ చేసిన ఇసుకను మాగనూర్ పోలీసు కస్టడీకి అప్పగించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు ఇసుకను తరలిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మాగనూర్ ఎస్ఐ మల్లేష్, ఆర్ఐ శ్రీశైలం, పోలీస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు


ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ శశిధర్

కోస్గి: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 20 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ సూచించారు. ఈ మేరకు శనివారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని 3వ వార్డు మల్‌రెడ్డిపల్లి, 4వ వార్డు సంపల్లిలో ప్రారంభించారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఆయా వార్డుల అధికారులు తమ పరిధిలోని కాలనీల్లో పారిశుద్ధ్య చర్యలతో పాటు చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు వేసే విధానం, కంపోస్టు ఎరువు తయారీ అంశాలపై ప్రజలకు వివరించాలన్నారు. వార్డుల్లో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ శంకర్‌నాయక్, వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల బడ్జెట్‌పై గ్రామసభలు


పెదిరిపాడ్‌లో మాట్లాడుతున్న ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి

మద్దూరు: 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీల్లో ఎస్ఎఫ్‌సీ, 15 వ ఆర్థిక సంఘం నిధులు తదితరాలపై శనివారం మండల స్థాయి అధికారులు సర్పంచ్‌ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. మద్దూరు, కొత్తపల్లి మండలాల్లోని దోరేపల్లి, దమ్‌గాన్‌పూర్, హన్మనాయక తండా, జాదరావుపల్లి, మద్దూరు, నాగిరెడ్డిపల్లి, నందిగామ, నందిపాడ్, నిడ్జింత, పల్లెగడ్డతండా, పల్లెర్ల, వర్సపూర్, పెద్దపూర్, పెదిరిపాడ్, పెద్దతండా, పోర్లకుంటతండా, రెనివట్ల, తిమ్మారెడ్డిపల్లి, వాల్యానాయక్‌తండా, వీరారం గ్రామాల్లో ఈ సభలను నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను ప్రాధాన్యత క్రమంలో ఏ విధంగా ఖర్చు చేయాలని ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, ఎంపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మండలంలోని తంగిడేరి, వర్కూర్, నేరడగం, వడ్వాట్, డగందొడ్డిలో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో శనివారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా నేరడగం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ఎంపీడీఓ శశికళ పాల్గొని గ్రామంలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. గ్రామంలో అవసరమైన పనులపై తీర్మానం సిద్ధం చేసుకొని పనులు ప్రారంభించుకోవాలని ఆమె సూచించారు.

ఘనంగా శ్రీరాముడి ఉత్సవాలు ప్రారంభం


ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో పూజలు నిర్వహిస్తున్న దంపతులు

ధన్వాడ: మండలంలోని మందిపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీరాముడి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో మొదటి రోజు శాంతిమంత్రం, గణపతిపూజ, పంచగవ్య ప్రాశనం, రక్షాబంధనం, దీక్షాధారణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రవేశం, నవగ్రహ, వాస్తు, యోగిని, క్షేత్రపాలక, జలాధివాసం ప్రదోషకాల పూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆదివారం హోమం, మహాన్నపనం, ఉత్సవ మూర్తుల ఊరేగింపు, సోమవారం ప్రాతకాల పూజ, హోమం, యంత్రస్థాపన, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, కామధేను, దర్శనం, పూర్ణాహుతి, ప్రథమారాధన కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి తనిఖీ

మక్తల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని నారాయణపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ సౌభాగ్య లక్ష్మి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాల ప్రాంతాలను పరిశీలించారు. చిన్న పిల్లలకు సంబంధించిన మిషన్లను పరిశీలించి అనంతరం డాక్టర్ల పని తీరును తెలుసుకున్నారు. ప్రజలకు సేవ లందించడంలో నిర్లక్ష్యంగా చేయరాదని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ పార్వతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.